కోవటనికి వేసినప్లాటే. సరేమర్నాడునుంచి సాయంత్రం అవంగానే ఫైన్‌గా టాయిలెట్అయి అక్కడకు వెళ్ళిలీలతో చీకటిపడిందాకా బాతాఖానీ కొట్టివస్తూవుండేవాడు. రోజుతన experiences అన్నీమాత్రం నాతో చెప్తూ వుండేవాడు.తూచా తప్పకుండా. ఇల్లాకొన్నాళ్ళుజరిగింది.

కొన్నాళ్ళకీఆమె భర్త్‌డే వచ్చిందిఆరోజుసికిట్టిగాడుచాలాహడావడిగా వున్నాడు. సాయంత్రం మూడుగంటలకల్లా ప్రత్యేకంగా కుట్టించిన కొత్తసిల్కు సూటు వేశాడు, స్నో కొట్టాడు మొఖానికి, కళ్ళద్దాలు తగిలించుకొని, యీవినింగ్ హ్యాట్ పెట్టి, సిగరెట్ వెలిగిస్తూ ఒకపుస్తకము నన్నూ, ఒకవెండి ఫేస్‌పౌడర్ డబ్బాను చేతితోబట్టుకొని లీలయింటికి వచ్చాడు. రాంగానే లీల ఎంతో మర్యాదచేసి గదిలోకూర్చోబెట్టి "టీ" యిచ్చింది. "టీ" తీసుకొన్నతర్వాత తనచేతిలో వున్న వస్తువులను ఆమెకు బర్త్‌డే ప్రెజంట్స్ అని చెప్పియిచ్చాడు. తర్వాత ఆమెను తాను ప్రేమిస్తున్నానని చెప్పి, తనను మ్యారీ చేసుకొనమన్నాడు. ఈమాట అనేటప్పటికి లీలకు పట్టరాని కోపంవచ్చి, వాడినిబాగా చీవాట్లుపెట్టి, ఆమెకు వానియందు బ్రదర్‌లీ ఎఫెక్షన్ వుందని చెప్పింది. కాని వీడు ఆమె మాటలు పెడ[illegible]బెట్టి యింకా నిర్బంధింప సాగాడు అప్పుడామె యిక ఓర్చుకోలేక భారతీ స్త్రీప్రవర్తన నీవు పాడుచెయ్యదలచు కొన్నావా? ఇకముందైనను బుద్ధిగలిగి, జాగ్రత్తగా ప్రవర్తించుకొనుమని చెప్పి గిరుక్కునతిరిగి వెళ్ళిపోయింది.

దానితో మనవాడు వెధవమొఖం వేసుకొని హాస్టల్‌కి వచ్చాడు. ఏమిటిరా సంగతంటే యిదంతా చెప్పి యిందుకనేరా "అంగననమ్మరాదు" అని అన్నాడెవరో మహానుభావుడు అని పూర్కా వాపోయాడు.

# మోహన్—ఆల్టార్.

ఎ. వి. సుబ్రహ్మణ్యశాస్త్రి.

అది సాయంసమయం. సూర్యకిరణాలు తీక్ష్ణత విడిచి, శీతలాన్ని గ్రహించాయి. అపర దిక్కాంత పసిడిచాయ చీరెధరించి కుల్కుతోంది. విహంగములు కలరవములు చేయుచు, తమతమ గూండ్లను జేరుచున్నాయి. ప్రకృతంతా ప్రశాంతభావాన్ని దాల్చింది. ఆకాశమందచ్చటచ్చటొకటి రెండు తారలు సహజ చాంచల్యాన్ని ప్రకటిస్తూ రహస్యంగా సంభాషించుచున్నాయి.

ఇందు బాలకళాశాలనుండివచ్చి, మేడమీద తన రీడింగు రూమ్‌లో యీజీఛైర్ మీద పరుండి, ముఖానికడ్డంగా లాజిక్ పుస్తకముపెట్టుకొని. చదువుతోంది. మోహన్ వెనకవచ్చి నిల్చున్నది చూడలేదామె. ఒకటి, రెండు, మూడునిముషాలు గడిచాయి. ఇందుబాలను సమీపించి కళ్ళు రెండు గట్టిగమూశాడు, మోహన్. శీతల కరస్పర్శనప్పుడే గ్రహించింది, ఇందుబాల. "వదలు" అందప్రయత్నంగా. "నాపేరుచెప్తే" అన్నాడు మోహన్ చిరునవ్వుతో. "మోహన్" అందామె. అదల్ గో లేక.

మోహన్ చేతులు తీశాడు. అ [stamp obscures text] రిత

406

దృక్కులతో ఒకరొకరు చూచుకొన్నారు. అంతటితో తృప్తి లేకమోహన్, ఆమె అద్దంలాంటి చెక్కిళ్ళమీద, ముద్దులవర్షం కురిపించాడు. నెక్స్టు మోమెంటు వారిరువురి దేహాలొకటైనాయి కొంతసేపు వారికి, బాహ్యప్రపంచానికి, యేలాటి సంబంధంలేదు. అదే స్వర్గసుఖం. అదే పరమానందం. ఆసుఖానికొఱకే ప్రపంచమంతా ప్రయత్నిస్తోంది. ఆఆనందాన్నాశించే, మునీంద్రులు సైతం, భగవదాయత్తంబులగు తమచిత్తాల్ని, అన్యాయత్తంబు గావించి తమజపతపాలకు నీళ్లొదులుకున్నారు.

ఇందుబాల శ్రీధరుని ఏకపుత్రిక. పదిహేడేండ్ల ప్రాయం స్ఫురద్రూపం. పసిడిచాయను ధిక్కరించే శరీరం విద్యుల్లతికనే వగించులావణ్యానల్లచీమల బారునుమఱపించు నీలకుంతలాలు దొండపండునంటి పెదిమలు కాంతులు వెదజల్లుచు భుజాలవరకు వ్రేలాడే లోలాకులు ప్రక్కపాపిట ఇవన్నిచూస్తే ప్రవరాఖ్యుడైనా మేగ్నిట్ లా ఆకర్షించబడతాడంటే, ఆశ్చర్యమేముంది?

ఇంటర్ సీనియర్ [illegible] తండ్రి రిటైర్డుజడ్జీ. కలకత్తాలో వారికొక సుందరమైన మహలుంది. తండ్రికి ఓన్లీడాటర్ గారాబుబిడ్డగుటచేనా Whims and fancies అన్నీ సాధారణంగా క్యారీఔట్ అవుతుండేవి. క్లాసుమేటయినమోహన్నామె త్రికరణశుద్ధిగా ప్రేమించింది కాని శ్రీధర్నకీవిషయంలోమట్టుకు కుమార్తెతో డిఫర్ కావలిసొచ్చింది. నిఱుపేదని, టౌన్లోని లీడింగ్ వకీల్సుయొక్క ఆదరణవల్ల కాలేజ్ కోర్సు రన్ చేస్తున్నాడని, పేరెంట్ లెస్సని, హౌస్ లెస్సని, లాండ్ లెస్సని, శ్రీధరుడు, మోహన్ను యూస్ లెస్సని తనకుమార్తె Marriag dictionary లోంచి కొట్టేశాడు. ఇందుబాల అనేకసార్లు తల్లియగు ప్రభావతితో లౌఇజ్ బ్లైండ్ అనీ, రూపవయో గుణములనుబట్టి తానతణ్ణి ప్రేమించిందనీ పేరెంట్ లెస్సు, హౌస్ లెస్సు, ఇంకా యితర లెస్సులు, అమూల్యమగు తనప్రేమ ప్రవాహాన్నడ్డపఱచలేవని నొక్కి వక్కాణించింది. తనభావాని కన్యంగా తామాచరిస్తే తన జీవితాన్నంత దుఃఖభాజనం చేస్తారని గట్టిగ రాయిగుద్ది చెప్పిందికూడాను.

Man proposes, but God disposes అన్నారు. ఇందుబాలని విశాఖపట్టణంలో ఒక జమీందారుని కొడుకు దామోదరుడను వానికిచ్చి పెళ్ళిచేసి, శ్రీధర్ చేతులు దులుపుకొన్నాడు, తనభాగమంతా వదిలినట్లు. ప్రాపర్టీలో, స్టేటస్‌లో, తనకు సూటయిన సంబంధంగదా యని మురిసేడాయన. ఇప్పుడు మోహన్, ఇందుబాలల మధ్యనున్న ప్రేమలత బాహ్యంగా తెగిపోయింది.

దామోదరుడంతా అదోహరకం వ్యక్తి. "ఉత్తము [illegible] మధ్యమం పితార్జిత ధనానికే లోటులేదు, ఆట్టె విద్యాధికుడు గాడు. చిన్నతనంలో కష్టపడి, వ్యయప్రయాసలకోర్చి, "చదివిచెడి చాయింగల విన్నపము" లన్నట్టు సిగ్నేచర్ దారుడైనాడు. స్థూలశరీరం కొద్దోగొప్పో అందగాడేగాని, మనిషిదగ్గర అప్టూడేట్ ఫేషన్సు లేడీవాంటెంగు.

ఇందుబాల అంతటితో కాలేజి స్టడీసుకు స్వస్తిచెప్పి, అత్తవారింటి కొచ్చింది. ఆమె వచ్చినప్పట్నుంచి దామోదరుడామె స్పిరిట్సు, టేస్ట్సు అన్నింటికి అడప్టు కావడం మొదలెట్టాడు.

407

క్రాప్ దీయించాడు. ఇల్లంతా ఫేస్‌పౌడర్లతోటి స్నోబాటిల్సుతోటి, హేరాయిల్సుతోటి, సోప్ బాక్సెస్‌తోటి నింపేశాడు. ఎడ్యుకేటెడ్ వైఫ్‌ని చూసి, నిరతిశయకుతుకయుతుడగు నాతడు అదోవిధమైన ఫేస్సు పడుతుండేవాడు. స్నేహితులంతా "అమ్మ పీసీ తస్సాగొయ్యా! నక్కం దొక్కడ్రా! కొట్టేశాడు గొప్పలాటు! చంద్రబింబానికన్నా వంకుందిగాని దామోదరుడి బెటర్ హాఫ్ కేలోపము లేదుగా" అంటూంటే అతగాడు ఓవర్ జాయ్‌డ్ అవుతుంటాడు.

అత్తారింటికొచ్చిందేగాని, యిందుబాల మైండంతా మోహన్‌మీదనే. ఆమె థాట్సుని ఎబౌట్ మోహనే. మోహాంధకారంలోబడ్డ ఆమెకు వరల్డంతా మిథ్యనిపించింది. "మోహన్ లేనిజన్మ కాల్పనా—ఒక్కసారైన నా కామోహన్ దర్శనభాగ్యము లేదా?—ఆనాడు నా మేడమీదికి వచ్చి నన్నక్కునజేర్చిన మోహనుడేడీ?—అయ్యో! ఇంకెక్కడి మోహనుడు? నేనప్పుడే నా ప్రేమైకమూర్తినుంచి వేరుచేయబడి భయంకర, ఘోర, కఠోరపాశలచే మోహనేతరునకు కట్టబడ్డాను. నాకింకెక్కడి నిష్కృతి! అన్యాయత్తంబైన నాదేహాన్ని మోహను డంగీకరించునో లేదో" అని ఇందుబాల, 'పానీయంబులు ద్రావుచున్ గుడుచుచున్' అన్నట్లు సర్వకాల సర్వావస్థలందు తనలో చింతిస్తూ, కుళ్ళి కృశిస్తోంది. మోహన్ లేని తన అంతమంతా 'బూడిదలోజేసిన హోమం' అనీ 'అడవిగాచిన వెన్నెలనీ' ఆమె గట్టిగానమ్మింది. తన హృదయసీమలో, తన మనస్సింహాసనంమీద, దామోదరునికి సీటు లేదు.

నాడు పున్నమి. శశాంకుడు షోడశకళల్తో ప్రకాశిస్తూ విరహుల హృదయాల్ని భేదిస్తున్నాడు. రాత్రి 12 గం॥ సమయం. ఇందుబాల పక్కలో పొర్లుతోంది. నిద్రపట్టలేదు. ఏదో అర్థంకానిభయం వేసిందామెకు. లేచి వుద్యానవనంలోకి పోయింది. కోనేటిప్రక్క నొక శిలావేదికపై కూర్చొంది. చంద్రబింబం కోనేట్లోని నీటితో ఆటలాడుతోంది. విరహవేదన భరించజాలకపోయింది. తనజన్మలో, ఒక మోహనుని కన్నులారగాంచి, సంభాషించడం అవుట్ ఆఫ్ కొశ్చెన్ అనుకొంది. కోనేటిలోని అగాధజలములోబడి తనప్రాణాల్ని మోహన్ ఆల్టార్ మీద బలిస్తే జన్మ సార్థకమవుతుందని డిటర్మిన్ చేసుకొంది. ఇంతలో సడుగులచప్పుడైంది. వెనక్కు తిరిగి చూచింది భయసంభ్రమావేశాల్తో. ఎదుట మోహనుడు. తనకళ్ళనే నమ్మలేకపోయింది. "కలయో, వైష్ణవమాయయో" అనుకొంది. మళ్లీ కొంతసేపటి కామె డౌట్ క్లియరయింది. ఆవ్యక్తి తన మోహనే. ప్రేమాలాపాలు, గాఢాలింగనాలు అయినవి. అనిశ్శబ్దంలో ఆ అర్ధనిశీథిని ఆఉద్యానవనంలోంచి 'జయ్ పరమేశ్వరా' అన్నారు.

తెల్లవారింది. "ఎప్పైలు, బియ్యేలు చదివిన జాణ ఒకచోట నిలుస్తుందటే" అని ఓ 90 ఏళ్ల ముసలమ్మ అచ్చన్నగారి బుచ్చమ్మతో. "ఇదేం పాపకర్మమోగాని, ఇప్పటివాళ్ళకు లేచిపోవడం పుట్టిందమ్మా" అని ముక్కుమీద వేలేస్కొని ఒకావిడ. "వీళ్ళిద్దరికి మొదట్నుంచి సంబంధంట" అని యింకొకావిడ. ఇట్లా అనేక వెరైటీలుగా అనుకొన్నారు, మర్నాడు, ఇందుబాల ఎలోప్‌మెంటుంగురించి.

దామోదరుడు వైఫ్‌లెస్సయి నాడు గాంతో మైండ్‌లెస్సు గూడాను. "శ్రీధర్ వేసిందేగంతు విరిగిందేకాలు" అన్నట్టు నాకొక్క కూతురికివివాహం చెయ్యిస్తే యిలా మ్యాటర్ టర్నౌట్ కావాలాఅని వగచేడు.

408